
సమావేశంలో మాట్లాడుతున్న ఆర్. కృష్ణయ్య

డీఎస్సీతోపాటు టెట్ పరీక్షలు నిర్వహించాలి

● 11న ఇందిరాపార్కు వద్ద ధర్నా : ఆర్. కృష్ణయ్య

రాంనగర్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): డీఎస్సీతోపాటు టెట్ పరీక్షలు నిర్వహించాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. టెట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరుతూ ఈనెల 11న చలో హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా ఇందిరాపార్కు వద్ద వేలాదిమంది టెట్ అభ్యర్థులతో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం విద్యానగర్‌లో బీసీ భవన్‌లో నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టెట్ పరీక్షలు నిర్వహించిన తర్వాతనే డీఎస్సీ పరీక్షలు నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు నరేందర్‌రెడ్డికి విన్నవించామన్నారు. పీఆర్‌సీ నివేదిక ప్రకారం రాష్ట్రంలో 25 లక్షల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, 11 వేలతో డీఎస్సీ ప్రకటించడం సరైన చర్య కాదన్నారు. ధర్నాను విజయవంతం చేయాలని కృష్ణయ్య కోరారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు సుధాకర్, రాజేందర్, రాజ్‌కుమార్, ఉదయ్, మునికృష్ణ, ప్రీతమ్ తదితరులు పాల్గొన్నారు.


బర్కత్‌పుర వద్ద డిజిటల్ వాహనాలను ప్రారంభిస్తున్న చింతల రామచంద్రారెడ్డి, డాక్టర్ ఎన్. గౌతమ్‌రావు

బీజేపీ ప్రచార డిజిటల్ వాహనాలు ప్రారంభం

బర్కత్‌పుర, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): త్వరలో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్‌లో మరోసారి కమలం జెండా ఎగరడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్ రావు ధీమా వ్యక్తం చేశారు. కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి రెండవసారి ఎంపీగా భారీ మెజారిటీతో గెలుపొందుతారని వారన్నారు. శుక్రవారం బర్కత్‌పురలో బీజేపీ నగర కార్యాలయం వద్ద ఎన్నికల ప్రచార డిజిటల్ వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ వాహనాల ద్వారా బస్తీలలో మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను స్ర్కీన్‌పై ప్రదర్శిస్తారని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కన్నె ఉమాదేవి, వై.అమృత, మాజీమంత్రి సి.కృష్ణాయాదవ్, మాజీ కార్పొరేటర్ అడపా చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

ఏఐసీసీ లీగల్ సెల్ జాతీయ కో-ఆర్డినేటర్‌గా చల్లా దామోదర్‌రెడ్డి నియామకం



రాంనగర్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): ఏఐసీసీ లీగల్ సెల్ జాతీయ కో-ఆర్డినేటర్‌గా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, హైకోర్టు న్యాయవాది చల్లా దామోదర్‌రెడ్డి నియమితులయ్యారు. ఆయన నియామకాన్ని ఏఐసీసీ జాతీయ కార్యదర్శి విపుల్ మహేశ్వరి ప్రకటించారు. శుక్రవారం డీడీ కాలనీలో తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తనకు పదవి వచ్చేందుకు సహకరించిన సీఎం రేవంత్‌రెడ్డి, ఏఐసీసీ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, పార్టీ జాతీయ అగ్రనేతలు రాహుల్ గాంధీ, సోనియాగాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గేకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

హరీష్‌రావు వ్యాఖ్యలపై ఉద్యోగుల ఖండన

చిక్కడపల్లి, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగులు ఏసీ రూముల్లో కూర్చొని జీతాలు తీసుకుంటున్నారని మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని జీవో 317 ఉపాధ్యాయ ఉద్యోగ సంఘం పేర్కొంది. ఆయన మాటలు అభ్యంతరకరమన్నారు. సంఘం అధ్యక్షుడు విజయకుమార్, ప్రధాన కార్యదర్శి దత్తాత్రి, వర్కింగ్ అధ్యక్షుడు నాగేశ్వరరావు శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ కోసం సకల జనుల సమ్మెలో పాల్గొని పోరాటాలు చేసిన ఉద్యోగుల పట్ల హరీష్‌రావు అలా మాట్లాడటం సరికాదన్నారు.


ఆనందరావుకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేస్తున్న సంజీవ్

40వ రోజుకు చేరిన వివేకానందనగర్‌వాసుల దీక్షలు

చిక్కడపల్లి, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): గాంధీనగర్ డివిజన్ స్వామివివేకానందనగర్ బస్తీ వాసుల ఇళ్లు కూల్చివేయడంతో బాధితులు నిర్వహిస్తున్న నిరాహార దీక్షలు శుక్రవారానికి 40వ రోజుకు చేరాయి. బాధితుడు ఆనందరావు చేస్తున్న దీక్షను మానవహక్కుల వేదిక నగర కార్యదర్శి సంజీవ్ నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. తమ ఇళ్లను అన్యాయంగా కూల్చివేశారని, అక్కడే ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని బాధితులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్, నవీన్, బాధితులు కృష్ణ, జ్ఞానేశ్వర్, సువర్ణ పాల్గొన్నారు.

సుప్రీం కోర్టు రీజనల్ బెంచ్ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి

బర్కత్‌పుర, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): సుప్రీంకోర్టు రీజనల్ బెంచ్ ఏర్పాటు బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఆమోదించాలని దక్షిణభారత అడ్వకేట్ జేఏసీ అధ్యక్షుడు ఎస్.నాగేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం జేఏసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌లో సుప్రీంకోర్టు రీజనల్ బెంచ్ ఏర్పాటు చేస్తే దక్షిణాది రాష్ట్రాలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. రీజనల్ బెంచ్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం 100 ఎకరాల స్థలం కేటాయించాలని సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన విజ్ఞప్తి చేశారు.


భోలక్‌పూర్ భవానీశంకర దేవాలయంలో స్వామివారికి పట్టు వస్త్రాలు తీసుకెళ్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్


అంబర్‌పేట న్యూపటేల్‌నగర్ శివాలయంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్‌ను ఆశీర్వదిస్తున్న అర్చకుడు


శివలింగానికి పాలాభిషేకం చేస్తున్న రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, మాజీ మంత్రి సునీతా లక్ష్మారెడ్డి

ఆలయాల్లో శివనామస్మరణ


భవానీ శంకర ఆలయంలో పూజలు చేస్తున్న మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్


స్వామివారి దర్శనానికి బారులు తీరిన భక్తులు

శివాలయాలకు భక్తుల బారులు

ముషీరాబాద్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివాలయాలు శివనామ స్మరణతో మార్మోగాయి. భక్తులు ఉపావాస దీక్షలో ఉండి స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. తెల్లవారు జామునుంచే బారులు తీరి శివలింగాలకు పాలాభిషేకం చేశారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్ భోలక్‌పూర్ డివిజన్ భవానీశంకర ఆలయంలో పట్టు వస్త్రాలు సమర్పించి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, మాజీ మంత్రి సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీ అంజన్‌కుమార్‌యాదవ్ 400 సంవత్సరాల చరిత్రగల శివలింగానికి పూజలు చేశారు.

ముషీరాబాద్ గౌరీశంకర ఆలయంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి ఎడ్ల హరిబాబు యాదవ్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు డి. శివముదిరాజ్, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జమాల్‌పురి నందు స్వామివారికి పూజలు నిర్వహించారు.

చిక్కడపల్లి: ఆర్టీసీ క్రాస్‌రోడ్డులోని లక్ష్మీగణపతి ఆలయ ప్రాంగణంలో క్షీర లింగేశ్వరస్వామి మందిరంలో ఏకవార రుద్రాభిషేకాలు, స్వర్ణ పుష్పార్చనలు నిర్వహించారు. సాయంత్రం ఉమామహేశ్వర కల్యాణం జరిగింది. వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో శివాలయంలో భక్తులు శివుడికి ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం సాయంత్రం ఉపవాస దీక్షలు విడిచేందుకు వచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది.


భవానీశంకర్ ఆలయంలో సామూహిక శివలింగ పూజలు చేస్తున్న భక్తులు


అంబర్‌పేట పటేల్‌నగర్‌లో పూజలు చేసిన బీజేవైఎం సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. యశ్వంత్, దయాకర్ యాదవ్, శివలింగానికి పాలాభిషేకం చేస్తున్న బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జి. ఆనంద్‌గౌడ్. -అంబర్‌పేట, ఆంధ్రజ్యోతి


మెదక్ జిల్లా ఏడుపాయల జాతరలో అమ్మవారికి పట్టువస్త్రాలు తీసుకెళ్తున్న టీడీపీ జాతీయ ప్రచార కార్యదర్శి జె.దశరథ్


రాంనగర్ రామాలయం, దోమలగూడ హనుమాన్ ఆలయంలో శివలింగానికి పూజలు చేస్తున్న బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు ఎం. నగేష్ ముదిరాజ్, జెల్ల భిక్షపతి, ఓబీసీ మోర్చా నగర అధ్యక్షుడు సలాంద్రి శ్రీనివాస్ యాదవ్, సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కె.ఆర్.కె.ప్రసాద్


చిక్కడపల్లిలో బాలాజీ భక్తసమాజం ఆధ్వర్యంలో జరిగిన మహాశివరాత్రి వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్, టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ప్రధానకార్యదర్శి పలుస బాల్‌రాజ్‌గౌడ్ తదితరులు


కాచిగూడ లింగంపల్లిలో శివలింగానికి అభిషేకం చేస్తున్న జీహెచ్‌ఎంసీ మాజీ ఫ్లోర్‌లీడర్ దిడ్డి రాంబాబు


ముషీరాబాద్ శివాలయంలో పూజలు చేసిన బీఆర్‌ఎస్ నాయకులు శివముదిరాజ్, శ్రీనివాస్, భాస్కర్ తదితరులు

అఖండజ్యోతి యాత్రతో ఆధ్యాత్మిక భావన పెంపు

బర్కత్‌పుర, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): సమాజంలో ఆధ్యాత్మిక భావన పెంపొందించడానికి అఖండజ్యోతి యాత్ర దోహదపడుతుందని పలువురు వక్తలు అన్నారు. శుక్రవారం బర్కత్‌పురలోని యాదాద్రి భవన్ వద్ద మహాశివరాత్రి సందర్భంగా లక్ష్మీనరసింహస్వామి 30వ అఖండజ్యోతి యాత్రను ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, యాదాద్రి ఈవో ఎం.రామకృష్ణారావు ప్రారంభించారు. ప్రభుత్వ విప్ అయిలయ్య స్వయంగా రథయాత్ర వాహనాన్ని నడిపారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డుకు చెందిన కళాకారుడు స్వామి 101 దీపాలను తలపై పెట్టుకుని నిర్వహించిన ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.


తలపై దీపాలు పెట్టుకుని కళాకారుడు స్వామి ప్రదర్శన

అయిలయ్య మాట్లాడుతూ.. 30 ఏళ్లుగా అఖండ జ్యోతి యాత్ర నిర్వహించడం అభినందనీయమన్నారు. అఖండజ్యోతి యాత్ర కమిటీ చైర్మన్ ఎస్.వెంకటరెడ్డి మాట్లాడుతూ.. యాత్ర ముషీరాబాద్, ఉప్పల్, మేడిపల్లి, నారపల్లి, ఘట్‌కేసర్, బీబీనగర్, భువనగిరి మీదుగా ఈ నెల 11న యాదగిరిగుట్ట చేరుకుంటుందన్నారు. శాశ్వత ఫౌండర్ బి.నర్సింహమూర్తి, సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞశర్మ, బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్. గౌతమ్‌రావు, కార్పొరేటర్ కన్నె ఉమాదేవి, అఖండ జ్యోతియాత్ర కమిటీ అధ్యక్షుడు ఎం.చంద్రశేఖర్‌రావు, ప్రధాన కార్యదర్శి ముత్తయ్యగౌడ్, కోశాధికారి ఎ.గణపతి, ఉపాధ్యక్షుడు పవన్‌కుమార్, కార్యనిర్వాహక కార్యదర్శి పడాల శ్రీకాంత్, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డిని సత్కరిస్తున్న గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సంస్థల చైర్మన్ డాక్టర్ గున్నా రాజేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి

13న బీసీ మహిళల సదస్సు

చిక్కడపల్లి, మార్చి 8(ఆంధ్రజ్యోతి): ఆదర్శ కిరణం ఆధ్వర్యంలో ఈనెల 13న త్యాగరాయగాన సభలో బీసీ మహిళల సాధికార సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ వ్యవస్థాపకుడు వంగాల బాల్‌రాజ్‌గౌడ్ శుక్రవారం తెలిపారు.

ఈ సందర్భంగా ఉత్తమ ఆదర్శ దంపతులను సత్కరిస్తామన్నారు. కార్యక్రమంలో శాసనమండలి మాజీ చైర్మన్ కె. స్వామిగౌడ్, ఎంపీ ఆర్. కృష్ణయ్య పాల్గొంటారని తెలిపారు.

ముగిసిన క్రైస్తవ ప్రార్థన సమావేశాలు

బర్కత్‌పుర, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): అఖిల భారత క్రిస్టియన్ జేఏసీ అధ్యక్షుడు సాల్మన్‌రాజ్ ఆధ్వర్యంలో ఎల్.బి.స్టేడియంలో రెండు రోజులపాటు జరిగిన క్రైస్తవుల ప్రార్థన సమావేశాలు శుక్రవారం ముగిశాయి. రాష్ట్రవ్యాప్తంగా క్రైస్తవులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పంజాబ్ రాష్ట్రానికి చెందిన ప్రముఖ క్రైస్తవ ప్రవక్త భజిందర్‌సింగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. భజిందర్‌సింగ్ మాట్లాడుతూ.. ఏసు క్రీస్తు చూపించిన మార్గంలో ప్రతిఒక్కరూ ముందుకు సాగాలన్నారు. మాజీ డీజీపీ స్వర్ణజిత్ సేన్, సినీ నటుడు రాజా, డేవిడ్‌రాజ్, ఆనంద్, అఖిల భారత క్రిస్టియన్ జేఏసీ ప్రధాన కార్యదర్శి జాకబ్, ఉపాధ్యక్షుడు రాజేష్, క్రైస్తవ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



ఎండీ సజ్జనార్ చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న కాచిగూడ డిపో మేనేజర్ టి.రఘు

ఆర్టీసీ కాచిగూడ డిపోకు ఉత్తమ రీజియన్ అవార్డు

బర్కత్‌పుర, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ గ్రాండ్ ఫెస్టివల్ చాలెంజ్ పేరుతో దసరా, క్రిస్మస్, సంక్రాంతి పండగల సందర్భంగా ప్రకటించిన అవార్డులలో హైదరాబాద్ రీజియన్‌లో కాచిగూడ డిపోకు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ రీజియన్ అవార్డు లభించిందని డిపో మేనేజర్ టి.రఘు తెలిపారు. మహాలక్ష్మి పథకాన్ని పటిష్ఠంగా అమలు చేసినందుకు ఈ అవార్డు లభించిందన్నారు. ఆర్టీసీ ఎండీ సజ్జనార్ చేతుల మీదుగా గురువారం అవార్డు అందుకున్నట్లు తెలిపారు.


ముషీరాబాద్ యూపీహెచ్‌సీలో డాక్టర్ దీప్తి ప్రియాంక, వైద్యసిబ్బందిని సన్మానించిన జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ వెంకటి


చిక్కడపల్లి పీఎస్ మహిళా సిబ్బందికి ప్రతిభా అవార్డులు బహూకరించిన ఇన్‌స్పెక్టర్ సీతయ్య, ఎస్‌ఐ మౌనిక


అంబర్‌పేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో మహిళా సిబ్బందిని సన్మానించిన ఇన్‌స్పెక్టర్ లెనిన్‌బాబు, ఎస్‌ఐ వీరమల్లయ్య

మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే

దేశం అభివృద్ధి

● జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ వెంకటి

ముషీరాబాద్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే దేశం సమగ్ర అభివృద్ధి చెందుతుందని జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ముషీరాబాద్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యూపీహెచ్‌సీ)లో వైద్యులు, సిబ్బందిని సన్మానించారు. కార్యక్రమంలో యూపీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ దీప్తి ప్రియాంక, పీహెచ్‌ఎన్ భాగ్యలక్ష్మి, సిస్టర్ విజయ్‌కుమారి పాల్గొన్నారు.

చిక్కడపల్లి: అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ. పావని శుక్రవారం డివిజన్‌లో పారిశుధ్య మహిళా కార్మికులను సన్మానించి పండ్లు పంచిపెట్టారు. బీజేపీ పార్లమెంటు జాయింట్ కన్వీనర్ వినయ్ కుమార్, సంపత్‌యాదవ్, ప్రశాంత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

● చిక్కడపల్లి పీఎస్‌లో పనిచేస్తున్న మహిళా సిబ్బందికి ఇన్‌స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య ప్రతిభా అవార్డులు బహూకరించి అభినందించారు. ఎస్‌ఐలు అభిలాష్, శశిపాల్‌రెడ్డి, నాగరాజు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న గాంధీనగర్ కార్పొరేటర్ ఎ. పావని వినయ్‌కుమార్


ఆమ్ ఆద్మీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు హేమ జిల్లోదు, చిత్రంలో రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ డి.సుధాకర్ మహిళలు.
- కవాడిగూడ, ఆంధ్రజ్యోతి


పారిశుధ్య కార్మికులను సన్మానించిన డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ. వెంకటేష్, తెలంగాణ ప్రజా సాంస్కృతిక వేదిక రాష్ట్ర కార్యదర్శి భూపతి వెంకటేశ్వర్లు


మహిళా దినోత్సవం సందర్భంగా దివ్యాంగుడికి ట్రై సైకిల్ అందజేస్తున్న పైడి రాకేష్‌రెడ్డి ఫౌండేషన్ డైరెక్టర్ పైడి సుచరిత రెడ్డి
- రాంనగర్, ఆంధ్రజ్యోతి